నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం 17 అక్టోబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## అంతర్గత రహదారులకు

# మహార్దశ..




వివరాలు 2లో

- కోదాడ, హుజుర్నగర్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఉత్తమ దంపతులు
- 37.60 కిలోమీటర్ల మేరకొత్త రహదారుల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్
- 40 కోట్ల నిధులు మంజూరు
- హుజుర్నగర్ నియోజకవర్గ గ్రామీణ రహదారులకు 25 కోట్లు
- కోదాడ గ్రామీణ రహదారులకు 15 కోట్లు

**కోదాడ, అక్టోబర్ 16 ( నినాదం న్యూస్):**
ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తమ మార్కు రాజకీయం చూపిస్తున్నారు. ఎక్కడ విమర్శలకు పోకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా కోదాడ, హుజూర్నగర్ అభివృద్ధి లక్ష్యంగా నిధులను కేటాయిస్తున్నారు. విమర్శించే వాళ్ళు విమర్శించుకున్న వారు మాత్రం పనితోటే సమాధానం చెబుతున్నారు. ఈ క్రమంలోనే గ్రామాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. పల్లె ప్రగతితో ఇప్పటికే పట్టణస్థాయి వసతులు కల్పించే దిశగా ముందుకు సాగుతున్నది.కోదాడ, హుజర్నగర్ నియోజకవర్గాల అంతర్గత రహదారులకు మహార్దశ పట్టింది. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఆ రెండు నియోజకవర్గాలలో అభివృద్ధి పై ఏకంగా 40 కోట్ల నిధులను మంజూరు చేయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో 23.90 కిలోమీటర్లు మేర అంతర్గత రహదారులు నిర్మించనున్నారు.

## ప్రమాదకరంగా ఉన్న

# పట్టించుకోరా సార్..?

- కోతకు గురైన రహదారి... ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు..
- భారీ వర్షాలకు కొట్టుకపోయిన రహదారి
- రహదారులు మరమ్మతు చేయడంలో అధికారుల అలసత్వం
- ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదంటూ అసహనం
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలంటు గ్రామస్తుల డిమాండ్



**గత 50 రోజుల క్రితం కురిసిన భారీ వర్షం కోదాడను వరదలతో ముంచేస్తుంది. పట్టణంతో పాటు పల్లె ప్రాంతాలను సైతం చిగురుటాకుల వణికేలా చేసింది. ఆ భయానక పరిస్థితులు ఇంకా ప్రజల మదిలో మెదలాడు తున్నాయి. ఆ వరద విపత్తు ఇప్పటికి కండ్ల ముందే కలయాడుతుంది. వరద తీవ్రత కార ణంగా ఆస్తి నష్టం, పంట నష్టంతో పాటు ప్రధా న రహదారులు సైతం కోతకు గురయ్యాయి. అన్ని విధాలుగా రహదారులను మరమ్మత్తులు చేస్తున్నామంటూ అధికారులు చెబుతున్నప్పటికీ కొన్నిచోట్ల అధికారుల అలసత్వం కారణంగా గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర నరకయాత్ర అనుభవిస్తున్నారు. అడిగితే కానీ పట్టించుకునే నాధుడు లేరంటూ గ్రామస్తులు వాపోతున్నారు. వివరాల్లోకెళితే ...**

**కోదాడ (రూరల్), అక్టోబర్ 16 (నినాదం న్యూస్):**

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట వెళ్లే రహదారి వరదలకు దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. గత 50 రోజుల క్రితం వచ్చిన వరదలకు 65 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న సర్వీస్ రోడ్డు కొంతమేర కొట్టుక పోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ద్వారకుంట చెరువు అలుగు నీరు పోవడానికి 65 నెంబర్ జాతీయ రహదారి క్రింద నుండి వాగు ప్రవహిస్తుంది. దీంతో గతంలో వచ్చిన వరదల కారణంగా సర్వీసు రోడ్డు కొంతమేర కొట్టుకుపోయింది. ముఖ్యంగా గ్రామస్తులు కోదాడ నుండి గ్రామంలోకి రావడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో రహదారిపై రద్దీ ఎక్కువగానే ఉం టుంది. అంతేకాకుండా పశువుల కాపర్లు పశువులను మేపడానికి పోలాలకు వెళుతూ ఉం టారు.. వరదలు వచ్చి 50 రోజులు పైగా గడు స్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతు న్నారు. రోడ్డు కొంతమేరకు కొట్టుక పోయినా అక్కడ ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదని పలువురు వాపోతున్నారు. కొత్తవారు గ్రామంలోకి వాహనాలతో అతివేగంగా వస్తే ప్రమాదానికి కచ్చితంగా గురవుతారని తెలుపుతున్నారు. రాత్రి వేళల్లో కరెంటు పోయినప్పుడు ఈ రహదారి గుండా పోతే పరిస్థితి ఏంటి అని కచ్చితంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని గ్రామ స్తులు తెలుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని పునరుద్ధరించాలి అని కోరుతున్నారు.

## కొత్తగా 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమావేశం**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్16( నినాదం):** పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణతో జిల్లాలో 8 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో నూతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.

5లో

## పగడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ

**శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్**

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి
- సన్న వడ్లు, దొడ్డు రకం దాన్యం వేరువేరుగా కొనుగోలు
- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న వడ్లకు 500 బోనస్
- జిల్లావ్యాప్తంగా 473 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

5లో



## స్టైలిస్ట్ క్యూ ఎగ్జిబిషన్‌కి గెస్ట్‌గా కరుణశ్రీ




అల్వాల్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్)
రామకోటిలో నిర్వహించిన స్టైలిష్ క్యు ఎగ్జిబిషన్ కి స్పెషల్ గెస్ట్ గా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిజెపి సోషల్ మీడియా సభ్యురాలు అల్వాల్ కు చెందిన కందుకూరి కరుణశ్రీ పాల్గొన్నారు

## గుడి గోపురంకు విరాళం



**అల్వాల్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** గుడి గోపురం- టీం సాయి పిలుపుమేరకు సికింద్రాబాద్, కంటోన్మెంట్, రిసాలా బజార్ లోని శ్రీ బుజ్జీ మహంకాళి టెంపుల్ అసోసియేషన్ దేవాలయవాలయం కమిటీ సభ్యులు టీం సాయి వాలంటీర్లతో కలిసి 50,001 రూ / విరాళం టీం సాయి అందజేశారు. గుడి గోపురం విరాళం అందించడం చాలా సంతోషంగా టీం సాయి అన్నారు. మనదేవాలయాలు మన భారత సంస్కృతిని ప్రతిబింబించడానికి, మన ఆధ్యాత్మిక సంపదను సంరక్షించడానికి మానవత్వాన్ని వ్యాప్తి చేయడానికి ఎంతగానో సహాయ సాయి అన్నారు

## టాటాకు భారతరత్న ఇవ్వాలి

### సామాజిక ఉద్యమకారులు ఉప్పుల మధు యాదవ్



**కోదాడ, అక్టోబర్ 16(నినాదం న్యూస్):** దేశం కరోనాతో పోరాడుతుంటే వందల కోట్ల రూపాయలు సాయం చేయడమే కాకుండా... ఒకవేళ నా దేశం ఏదైనా కష్టాల్లో ఉంటే 1500 కోట్లు కాదు.. మా ఆస్తి మొత్తం నా దేశ ప్రజలకు ఇస్తా అన్న గొప్ప మానవతావాది రతన్ టాటా అని సామాజిక ఉద్యమకారులు ఉప్పుల మధు యాదవ్ అన్నారు. బుధవారం అయిన మాట్లాడుతూ... అంతటి మహోన్నత వ్యక్తికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేసి గౌరవించాలని ఆయన అన్నారు. భారత పారిశ్రామిక దిగ్గజం, సామాజికవేత్త రతన్ టాటా గారు ఏ ప్రకృతి వైపరిత్యం వచ్చినా ముందుండి సాయం అందించే గొప్ప మానవతావాది, ట్రస్ట్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా అని ఆయన పేర్కొన్నారు .టాటా గ్రూప్ తో లక్షలాది కుటుంబాలలో ఉపాధి కల్పించి వెలుగులు నింపారు. నిస్వార్థమైన ప్రజాసేవను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రధానం చేసి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు

## అనారోగ్యంతో మహిళ మృతి



**ఆళ్లపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్:** అనారోగ్యంతో మహిళ మృతి చెందిన సంఘటన ఆళ్ళపల్లి మండలంలో బుధవారం చోటు సాయంత్రం చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఇక్బాల్ భార్య సయ్యద్ సలీమ(48) సంవత్సర కాలంగా అనారోగ్యం(క్యాన్సర్)తో బాధపడుతున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం 4:30 గంటలకు సలీమ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మృతి చెందారు. ఇక్బాల్, సలీమ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. సలీమ మృతితో కుటుంబ సభ్యులు, సమీప బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆళ్ళపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఇండ్ల కోసం ఇందిరమ్మ కమిటీలు..

**అధికారులు, స్థానికులకు బాధ్యతలు**

**'డబుల్' లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ షురూ**

**పేదల్లో చిగురించిన ఆశలు**



**కోదాడ, అక్టోబర్ 16(నినాదం న్యూస్):** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఎన్ని కల హామీలో భాగంగా పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా లబ్దిదారుల ఎంపిక పక్రియను వేగవంతం చేసింది. ఎంపికను స్థానికులకే అప్పగించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కమిటీల నియామకం ప్రారంభించింది. నల్లగొండ ,సూర్యపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో 12 నియోజకవర్గాలకు 1784 గ్రామపంచాయతీలు ఉన్నాయి. తొలి విడుదల భాగంగా జిల్లాకు 42 వేల ఇల్లు మంజూరు చేస్తారు. గ్రామపంచాయతీలో పురపాలక వార్డు కమిటీల నియామకానికి అధికారులు కార్యచరణ చేపట్టారు .వాటి పరిధిలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లకు అర్హులను ఎంపిక చేయడానికి రెండు రోజులుగా ఇందిరమ్మ కమిటీలను నియమిస్తున్నారు. గత 11న అందుకు సంబంధించిన జీఓ(33)ను అధికారులు విడుదల చేశారు. అయితే 13వరకు సెలవులు కావడంతో 14నుంచి ఈ పక్రియ ప్రారంభించారు. ఈ కమి టీల నిర్వహణ బాధ్యతలు జిల్లాస్థాయి అధికారులైన డీఆర్డీఓ, జెడ్పీసీఈఓ, డీపీఓలతో కు అప్పగించారు. ఒక్కో జిల్లాస్థాయి అధికారి ఏడు మండలాల బాధ్యతలనుచూడాల్సి ఉంటుంది.

**కమిటీ సభ్యులు వీరే..**

గ్రామాల్లో ప్రస్తుతం సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో గ్రామ ప్రత్యేక అధికారులు చైర్మన్లుగాను, ఇద్దరు మహిళా గ్రూపు సభ్యులు, గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గా లకు చెందిన మరో ముగ్గురితో పాటు పంచాయతీ కార్యదర్శి ఈ కమిటీలో ఉంటారు. అలాగే మున్సిపాలిటీల్లో వార్డు కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఇద్దరు మహిళా గ్రూపు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారు ముగ్గురు, ఒక్క వార్డు అధికారి ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతం గ్రామాల్లో ఈ కమిటీల నియామకం ముమ్మరంగా సాగుతోంది. కాగా, ఇళ్లు మంజూరయ్యాక నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చూడాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీలపైనే ఉంటుంది. ఇంటి నిర్మాణానికి మూడు విడతల్లో రూ.5 లక్షలు లబ్ధిదారుడి ఖాతాల్లో జమ చేయనున్నారు. కమిటీల ఏర్పాటు పూర్తయ్యాకనే తరువాత విధివిధానాల గురించి ప్రకటిస్తారని సమాచారం.

# అంతర్గత రహదారులకు మహర్దశ..

హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని గడ్డిపల్లి బరెల్ గ్రౌండ్ నుండి బొలిశెట్టి గూడెం మీదుగా కొనాయిగూడెం వరకు 7 కిలోమీటర్ల దూరం నిర్మించనున్న బి.టి.రోడ్ కు రూ.7.20 కోట్లు ,గరిడేపల్లి నుండి సీతారాంతండా వరకు 5 కిలోమీటర్ల కు గాను రూ.5.10 కోట్లు ,నెరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి ముత్యాలమ్మ కుంట మీదుగా చిట్టివారిగూడెం వరకు 2.90 కిలో మీటర్ల కు గాను రూ.3.20 కోట్లు, మఠంపల్లి మండలం కామాక్షికుంట తండా నుండి చెన్నాయిపాలెం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.20 కోట్లు, అదే మండలం బక్కమంతులగూడెం నుండి అల్లిపురం వరకు 3 కిలో మీటర్లకు గాను రూ.3.10 కోట్లు,చౌటపల్లి మండలం అల్లిపురం వరకు 4 కిలోమీటర్లకు గాను రూ.4.20 కోట్లు మంజూరు అయినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**పరుగులు పెట్టనున్న కోదాడ అభివృద్ధి...**

కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలం నాయకుగూడెం నుండి విబలాపురం వరకు 3.20 కిలో మీటర్లకు గాను రూ.3.50 కోట్లు, అదే మండలం అన్నారిగూడెం మట్టి చెట్టు నుండి కరక్కాయలగూడెం వరకు 2 కిలోమీటర్ల దూరానికి గాను రూ.2.30 కోట్లు, నడిగూడెం మండలం వల్లాపురం నుండి కేశవాపురం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.00 కోట్లు, నారాయణపురం నుండి కే.ఆర్.సి పురం వరకు 3.40 కిలోమీటర్లకు గాను రూ.3.20 కోట్లు, మోతె మండలం నామావరం నుండి సీతానగరం వరకు 4 కిలో మీటర్ల దూరానికి గాను రూ.4.00 కోట్లు



నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ వెల్లడించారు.

**అడిగిన వెంటనే అమలకు ఆదేశాలు..**

ఇటీవల కురిసిన భారీ నుండి అతి భారీ వర్షాలకు అంతంత మంత్రాంగ ఉన్న గ్రామీణ అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిన్న నేపద్యంలో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ దృష్టికి తీసుక రాగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనదైన శైలిలో యుద్ధ ప్రాతిపదికన అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహించి అంచానలు రూపొందించి నిధులు మంజూరు చేయించారు. రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల అంతర్గత రహదారుల నిర్మాణాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కేటీఆర్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** మధ్యతరగతి కుటుంబంలో పుట్టి గురుకుల పాఠశాలలో సీట్లను పొంది ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. గురుకుల పాఠశాలలో చదివి ఉన్నత విద్యలో రాణించిన విద్యార్థులను కేటిఆర్ అభినందించారు.వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో నివాసముండే మధ్యతరగతి కి చెందిన రాగి రామకృష్ణ ముదిరాజ్, లావణ్య దంపతులు జిరాక్స్ వ్యాపారం నిర్వహించుకుంటూ ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి స్వాతి, తరుణ్ తేజ్, శ్వేత అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉన్నత విద్యతో కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలనే దృఢ నిశ్చయంతో రాగి స్వాతి అంకిరెడ్డిపల్లి గర్ల్స్ గురుకుల క్యాంపస్ లో ఆరవ తరగతి సీటు పొంది అక్కడే ఇంటర్మీడియట్ వరకు చదివి ఏ గ్రేడ్ తో జేఎన్టీయూ, సంగారెడ్డిలో బీ.టెక్ (సిఎస్ఎం) సీటు సాధించింది. తరుణ్ తేజ్ తుర్కపల్లి క్యాంపస్ లో ఏడవ తరగతి సీటు సాధించి అక్కడే పదవ తరగతి పూర్తిచేసుకుని, మహేశ్వరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీట్ సాధించాడు. చిన్న కూతురు రాగి శ్వేత కుత్బుల్లాపూర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి లో సీటు సాధించి అక్కడే పదవ తరగతి పూర్తి చేసుకోగా, ప్రస్తు తం ఘట్కేసర్ లోని గురుకుల గర్ల్స్ క్యాంపస్ నందు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుంది.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును రూపొందించు కోవాలనుకునే నిరుపేద విద్యార్థుల కలలను నెరవేర్చాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గురుకుల పాఠశాల సంఖ్యను పెంచి పౌష్టికాహారంతో కూడిన విద్య అందించారని, అలాంటి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన మీరు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ కమిటీలతో పారదర్శకతకు పాతర

## కమిటిలతో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు దూరం

### గ్రామసభలలోనే అర్హులను గుర్తించాలి: వ్యకాస

**కారేపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్):** ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వేస్తున్న ఇందిరమ్మ కమిటీలతో పారదర్శకత పాతర వేసినట్లేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు లు విమర్శించారు. బుధవారం కారేపల్లిలో వ్యకాస మండల అధ్యక్షులు యనమగండ్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు లు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలతో రాజకీయ జోక్యంపెరిగి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. కమిటీ పెత్తనంతో



అధికారుల పాత్ర నామ మాత్రం అవుతుందని అవినీతికి అస్కారం ఇచ్చినట్లు అవుతుందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో దళిత బంధు, బీసీ బంధులో జరిగిన అవినీతితో విసిగిన జనం ప్రభుత్వానే మార్చారనే విషయం గుర్తేరగాలన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపికను గ్రామసభల ద్వారానే జరపాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో ఇందిరమ్మ కమిటీలు గిరిజన చట్టాలకు వ్యతిరేకమన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటును ప్రభుత్వం విరమించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు దక్కకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అందోళన తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మన్నెం బ్రహ్మయ్య, కరపటి సీతారాములు దాసరి మల్లయ్య, తుమ్మోజు రామ్మూర్తి, షేక్ సైదులు, అజ్మీర శోభన్, పాపినేని నాగేశ్వరరావు, భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడిగా చామట్ల శ్రీనివాస్



**చౌటుప్పల్,అక్టోబరు 16(నినాదంన్యూస్):** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) చౌటుప్పల్ మండలం నూతన అధ్యక్షుడిగా చామట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా తనను నియమించినందుకు ,నియామకానికి ఆదేశాలను జారీ చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన ఎరుగని నాగన్న గౌడ్ ,ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్ర ,ఐఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.జీవన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, శ్యామకూర రాజయ్య, బ్లాక్ ఐఎన్టియుసి అధ్యక్షులు లగ్గొని వెంకటేశం,ఐఎన్టియుసి డివిజన్ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి చిటంపల్లి శ్రీనివాస్, మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్ , మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఐఎన్టీయూసీ కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# ఆర్థికంగా బలపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

**ఆసిఫాబాద్ అక్టోబర్ 16(నినాదం న్యూస్ ):** మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సంయుక్త ఆధ్వర్యంలో మహిళ సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు.



మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళా సంఘాల సభ్యులు మరింత ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళ శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలు చేపట్టేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, తద్వారా అదనపు ఆదాయాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య ద్వారా 270 మహిళా సంఘాలకు 16 కోట్ల రూపాయల బ్యాంకు రుణం చెక్ ను, 2 కోట్ల రూపాయల స్త్రీ నిధి రుణం చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ప్రభుత్వం మహిళ సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా మహిళ శక్తి, మహాలక్ష్మి, గృహ జ్యోతి తదితర అనేక పథకాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని, జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు గ్యారెంటీ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందించే విధంగా అధికారుల సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. పి.వి.టి.జి. గ్రామాలలో ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద మొబైల్ వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వైద్య సేవలు అందించే మొబైల్ వాహనాలను బుధవారం ప్రారంభించడం జరిగిందని, పి.వి.టి.జి. గ్రామాలలో ప్రతి ఆవాసానికి మొబైల్ వాహనాల ద్వారా వెళ్లి ప్రజలకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. పి.వి.టి.జి.ల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సెర్ప్ సిబ్బంది, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయం ప్రారంభోత్సవం



**కొడంగల్ నినాదం:** దుద్యాల మండలం లోని పోలేపల్లి తాండలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని తాండవాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజలు మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు విశ్రాంత ఉపాధ్యాయులు పుర్ర అనంతయ్య, పుర్ర దశరథ్, చంద్రారెడ్డి, శివరాం నాయక్, పుర్ర పెంటయ్య, లను తాండవాసులు ఘనంగా సత్కరించారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నెబస్వరాజ యాదవ్ అన్నదాన కార్యక్రమం లో పాల్గొనిభక్తులకు తీర్థప్రసాదాలు, భోజనాలు వడ్డించారు.

# కార్మిక హక్కులపై పాలకుల దాడులు బలమైన ఉద్యమాలకు విలీనం ఊతం



**కారేపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్ ):** కార్మికుల హక్కులపై పాలకులు దాడులు ముమ్మరం చేశారని ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు ధరావత్ సక్రు అన్నారు. బుధవారం కారేపల్లి మండలం టేకులగూడెంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ అనుబంధ ఐఎఫ్‌టీయు సమావేశం జరిగింది. ఈసమావేశంలో సక్రు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూలంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాల్గు లేబర్ కోడ్‌లు తీసుకవచ్చిందన్నారు. కార్మికులపై పాలకులు, యాజమాన్యాలు ముప్పెట దాడులు చేస్తున్నాయన్నారు. కార్మికులు హక్కు కాపాడుకోవాలంటే బలమైన ఉద్యమాలు నిర్మాణం జరగాలన్నారు. 14 రాష్ట్రాల లో బలోపేతంగా ఉన్న టీయూసీఐ సంఘంలో ఐఎఫ్‌టీయు విలీనం చరిత్రాత్మకమన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక హక్కులదాడిని నిలువరించటానికి బలమైన ఉద్యమాలకు విలీనం నాంది పలుకుతుందన్నారు. ఈనెల 20వ తేదిన హైదరాబాద్‌లో టీయూసీఐలో ఐఎఫ్‌టీయు విలీనం జరుగుతుందన్నారు. అనంతరం విలీన సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీఫ్, కార్మిక సంఘ నాయకులు జోగా నాగేశ్వరరావు, కొడెం సీతారాములు, కే రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య విద్యార్థులకు ఇంటర్న్‌షిఫ్



**కారేపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్:** కారేపల్లి మోడల్ స్కూల్‌లోని వృత్తి విద్య విద్యార్థులకు ఇంటర్న్ షిఫ్ కార్యక్ర`మాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్ తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సులను అందిస్తున్నామన్నారు. మీడియా అండ్ ఎంటర్ ట్రైన్‌మెంట్, ఆగ్రీకల్చర్ విభాగాలలో 10 రోజుల పాటు శిక్షణ జరిపామన్నారు. మోడల్ స్కూల్ వృత్తి విద్యా విద్యార్థులకు కారేపల్లిలోని శ్రీ బాలాజీ అగ్రీమాల్, ఎస్వీ ఫోటో అండ్ వీడియో స్టూడియోలో శిక్షణ ఇచ్చామన్నారు. వృత్తి విద్యా శిక్షణా భవిష్యత్తులో ఎంతో ఉపయోగప దుతుందన్నారు. ఈకార్యక్రమంలో వృత్తి విద్యా కోఆర్డినేటర్ సురేంద్ర, ఉపాధ్యాయులు సుధాకర్, నిషాజుబిన్, శిక్షకులు ఎస్‌కె.బాబా, అజ్మీర నరేన్‌లు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ సంఘాల శుభాకాంక్షలు



**కొడంగల్ (నినాదం):** బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో మండల మంగళవారం రోజు విద్యాధికారి ఎన్ హరిలాల్ సమక్షంలో డియస్సీ 2024 ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్టు అందజేశారు. ఎస్జీటీలు 17 మంది, స్కూల్ అసిస్టెంట్లు 9మంది ఉపాధ్యాయులు నూతన ఉపాధ్యాయులు గా జాయిన్ అయినట్లు ఎంఈఓ తెలిపారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నో పోరాటాల తర్వాతనే డియస్సీ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల పరీక్ష నిర్వహించి, తక్కువ సమయం లోనే పోస్టింగ్ లు ఇచ్చిందని,ఇంత త్వరగా ఉపాధ్యాయుల నియామకాలను పూర్తి చేయటం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి నూతనంగా ప్రవేశించిన ఉపాధ్యాయులు అంకితభా వంతో విధులు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని కల్పించి పాఠశాలలకు పునర్వైభవాన్ని తీసురావటానికి కృషి చేయాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అనిల్ కుమార్ బాకారం చంద్రశేఖర్ నరేందర్ గౌడ్ శశిధర్,ముద్దాయి పేట వెంకటేష్, శివ రాజ్ ,ఎంఆర్సి సిబ్బంది ఖలీల్ గౌస్, మహిళా మణులు నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను సురక్షితంగా
# గమ్యస్థానాలకు చేర్చాం..
### సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్.



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగలు సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి విజయవంతం చేశామని సికింద్రాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ తెలిపారు. సికింద్రాబాద్ రీజియన్ పరిధిలో రెండు డివిజన్లు ఉన్నాయని సికింద్రాబాద్ డివిజన్లో ఆరు బస్ డిపోలు కూకట్పల్లి 5 ఆర్టిసి డిపోలు ఉన్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుండి 15వ తేదీ వరకు 3. 79 లక్షల కిలోమీటర్లు బస్సులు నడుపవలసి ఉండగా 3.85 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయని అందుకుగాను 41.57 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, మహబూబ్ నగర్, తొర్రూర్, జనగాం, నిర్మల్, మంచిర్యాల, ఆర్మూర్, జహీరాబాద్ రూట్లలో అత్యధిక బస్సులు హైదరాబాదులోని ప్రత్యేక కేంద్రాల ద్వారా నడిపించామన్నారు. అక్టోబర్ 5, 9, 10వ తేదీలలో ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరుకొనుటకు కావలసిన ఆయా డిపోలో చెందిన బస్సులతోపాటు హైదరాబాద్ నుండి 982 బస్సులను అదనంగా ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇక్కట్లను తీర్చినట్లు తెలిపారు. ఒకరోజు 1. 86 కోట్లు రాబడి వచ్చేలా ఆర్టీసీ సంస్థ టార్గెట్ పెట్టగా 1. 95 కోట్లు సాధించా మన్నారు. దసరా పండుగ అనంతరం అక్టోబర్ 13న ఆదివారం సాయం త్రం నుండి ప్రయాణికులు వారి స్వగ్రామాల నుండి హైదరాబాద్ కు ప్రయాణం అయినట్లు అందుకు అనుగుణంగా సమీపంలోని ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులను ప్రయాణికులకు అనుగుణంగా ఏర్పాటు చేశామన్నారు. అక్టోబర్ 14 సోమవారం ప్రయాణికులు అత్యధిక సంఖ్యలో హైదరాబాద్ చేరుటకు సంసిద్ధులు కావడంతో ఆర్టీసీ అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బం దులు కలిగించకుండా స్థానిక ఆర్టీసీ డిపో బస్సులతోపాటు హైదరాబాదు నుండి అదన బస్సులను పంపించి ప్రయాణికులకు సహకరించినట్లు తెలిపారు. అక్టోబర్ 14న ఒక్క రోజే ఆర్టీసీ సమస్త కు చెందిన బస్సులు నాలుగు లక్షల కిలోమీటర్లు తిరగవలసి ఉండగా 4.35 లక్షల కిలోమీట ర్లు బస్సులు తిరిగినట్లు, ఆ ఒక్క రోజు 3.19 కోట్ల చార్జీలు వచ్చేట్టుగా సంస్థ టార్గెట్ పెట్టగా 3.62 కోట్లు ఆదాయం సమకూరినట్లు ఆర్ఎం పేర్కొన్నారు. అక్టోబర్ 15న ప్రయాణికులకు సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి 2. 90 కిలోమీటర్లు బస్సులు తిరగవలసి ఉండగా అదనంగా వేల కిలోమీటర్లు బస్సులు తిరిగి ప్రయాణికులను హైదరాబాద్ నగరానికి చేర్చినట్లు, అందుకుగాను 2.19 కోట్ల ఆదాయం సమకూర్చాలని టార్గెట్ ఏర్పాటు చేయగా 3.48 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఆర్ఎం ఖుస్రో షా ఖాన్ వివరించారు. బతుకమ్మ, దసరా వేడుకల సందర్భంగా ప్రయాణికులు సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చి, పండగల అనంతరం తిరిగి హైదరాబాద్ కు చేర్చుటకు ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు, ఆర్టిఏ సిబ్బంది సమన్వయంతో వారి సేవలను హితోదికంగా అందించదంతోనే ఆర్టీసీ సంస్థ సేవలు విజయవంతమైనట్లు, ప్రజలకు మరింత చేరువైనట్లు ఆర్ ఎం వివరించారు.

# ప్రయాణికులకు పూర్తి సహకారం అందించిన ఆర్టీసీ

### ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) వినోద్ కుమార్.



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్)** సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు తమ సొంత ఊర్లకు వెళ్లి పండగల అనంతరం తిరిగి హైదరాబాదు చేరుకోవడానికి ఆర్టీసీ సంస్థ పూర్తి సహకారం అందించిందని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) వినోద్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు ఈడి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వెళ్లిన ప్రయాణికులతో పాటు ఇతర రాష్ట్రాల సొంత ప్రదేశాలకు చేరుకోవడానికి, పండగల అనంతరం తిరిగి హైదరాబాద్ నగరానికి రావడానికి కావలసిన ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సంస్థ ఆయా డిపోలోకి చెందిన బస్సులతో పాటు హైదరాబాదు నుండి 982 అదనపు బస్సులను ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశామన్నారు. ప్రయాణికుల అవసరాలను బట్టి హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలలోని ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఆయా జిల్లాలకు వెళ్లే బస్సులను కొన్ని ప్రత్యేక కేంద్రాల ద్వారా నడిపించినట్లు తెలిపారు. అక్టోబర్ 5వ, 9వ,10వ తేదీలలో ప్రయాణికులు వారి స్వగ్రామాలకు వెళ్లే విధంగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. బతుకమ్మ, దసరా పండగల అనంతరం అక్టోబర్ 13 ఆదివారం సాయంత్రం నుండి ప్రయాణికులు హైదరాబాద్ కు చేరుకోవడానికి ఆయా ప్రాంతాల్లోని డిపోలకు చెందిన బస్సులతో పాటు హైదరాబాదు నుండి కావలసిన అదరపు బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అక్టోబర్ 14 సోమవారం, అక్టోబర్15 మంగళవారం రోజుల్లో వేలమంది ప్రయాణికులు వారి గ్రామాల నుండి హైదరాబాద్ కు చేరుకోవడానికి తగిన విధంగా బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులను సంతృప్తి పరిచినట్లు ఈడి వివరించారు. బతుకమ్మ, దసరా సందర్భంగా ఆర్టీసీ సంస్థ నిర్ణయించిన మేరకు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేసి, తిరిగి హైదరాబాదుకు చేరుకోవడానికి కావలసిన ఏర్పాట్లు చేయడంతో ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన వాపోయారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంతో పాటు ప్రైవేటు వద్దు, ఆర్టీసీ ముద్దు అనే నినాదాన్ని నిజం చేస్తూ సేవలందించిందన్నారు. బతుకమ్మ, దసరా పండగలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం లో మహిళలు అత్యధికంగా ఆర్టీసీ సేవలను వినియోగించుకున్నట్లు ఈడి వినోద్ కుమార్ వివరించారు.రానున్న కాలంలో వచ్చే పండగల సందర్భంగా ప్రయాణికులకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించుటకు ఆర్టీసీ సంస్థ అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాలకు కావలసిన బస్సులను నడిపించుటకు ఆర్టీసీ సంస్థ సిద్ధంగా ఉన్నదన్నారు. అవసరమైన వారు శుభకార్యాలకు ముందుగా సమీపంలోని ఆర్టీసీ బస్సు డిపోలకు వెళ్లి బస్సులను బుక్ చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: కలెక్టర్





### 10వ తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్

### వంటశాల, స్టోర్ గది, టాయిలెట్ల సందర్శన

**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్)** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలను, మండలంలో శానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ,10 తరగతుల విద్యార్థులకు , గణితం, బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై కలెక్టర్ పలు సూచన చేస్తూ ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాటశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ఫ్రైడే డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాయంకాలం మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి మండలానికి 25 మంది కొత్త టీచర్లు

**కారేపల్లి అక్టోబర్ 16నినాదం న్యూస్.):** కారేపల్లి మండలానికి 25 మంది కొత్త టీచర్లు వచ్చారు. డీఎస్సీ%-%2024 ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ ద్వారా కేటాయించిన పాఠశాలలకు బుధవారం వచ్చి జాయిన్ అయ్యారు. నల్గురు స్కూల్ అసిస్టెంట్లు యూపీఎస్ పోలంపల్లి గేటుతండా, గుంపెళ్ళగూడెం, గుట్టకిందిగుంపు, కారేపల్లి హైస్కూల్ లో జాయిన్ అయ్యారు. నూతన ఉపాధ్యాయులు పోస్టింగ్ జాయిన్ అర్డర్లను మండల విద్యాశాఖాధికారి జయరాజ్‌కు అందజేశారు. డీఎస్సీ%-%2024 న ద్వారా నూతనంగా మండలానికి వచ్చిన స్కూల్ అసిస్టెంట్లు 4, సెంకడ్‌గ్రేడ్ టీచర్లు 21 కి ఉపాధ్యాయ సంఘాల నేతలు స్వాగతం ఫలికారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయు సంఘాల నేతలు బానోత్ మంగీలాల్, బాలిన వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్, అజ్మీర వీరునాయర్, ఈర్యానాయక్, పాపాలాల్, దామోదర్



తదితరులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ

## -శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్





మెదక్ ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్) బుధవారం మెదక్ జిల్లా రామాయణపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని మెదక్ జిల్లా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, సంబంధిత అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, తాసిల్దార్ రజని డి ఆర్ డి ఓ ఏపీ ఓ లు తో కలిసి శాసనసభ్యులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అనే నానుడితో ముందుకు పోతూ రైతులు కాయ కష్టం చేసి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి వారి కుటుంబాలు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో జిల్లాలో 472 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు



చేస్తున్నామని, వివరించారు సన్న వడ్లకు క్వింటాళ్లకు 2300 కొనుగోలు చేస్తూ 500 బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో పగడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణలో భాగంగా జిల్లాలో పంట చేతికి వచ్చి కోతలు ప్రారంభమౌతున్న సందర్భంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ముందుగా పంట చేతికి వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు దళారులు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పరిశుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తేమశాతం 17ఉండేలా చూసుకోవాలని రైతులకు టోకెన్లు ఇవ్వడం జరుగుతుందని తద్వారా కొనుగోలు జరుగుతుందన్నారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు

# సాబూరి కెమికల్స్ మూతపడిన పరిశ్రమలో రెనోవేషన్ చేస్తూ...

## ఇద్దరు అన్నదమ్ములు మృతి








**కుత్బుల్లాపూర్,, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సాబూరి కెమికల్స్ మూతబడిన పరిశ్రమలో రేనోవేషన్ చేయడానికి వచ్చిన ఇద్దరు కవలలు అన్నదమ్ములు రాము, లక్ష్మణ్ లు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సంఘటనపై జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సాబూరి ఫార్మా కంపెనీలో రినోవేషన్ పనులు చేయడానికి రాము లక్ష్మణ్ అనే ఇద్దరు( కవలలు) సోదరులు పనులు చేస్తున్నారు. వారిలో లక్ష్మణ్ ప్రమాదవశాత్తు కెమికల్ సంపులో పడిపోగా అక్కడే ఉన్న అతని సోదరుడు రాము తన తమ్ముడు లక్ష్మన్ను కాపాడే ప్రయత్నంలో అన్న రాము కూడా సంపులో పడి మృతి మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటనా



స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దర్యాప్తు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు.గత మూడు సంవత్సరాల నుండి మూసి ఉన్న కంపెనీ రెనోవేట్ లో భాగంగా కెమికల్ ట్యాంకులను శుభ్రం చేస్తుండగా ట్యాంక్ లో పడి రామ్ కుమార్, లక్ష్మణ్ కుమార్ లు మృతి చెందగా మరొక కార్మికుడు సురేందర్ రెడ్డి అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. భాదిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో మృత దేహాల్ని గాంధీ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు వివరించారు.

# కొత్తగా 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్16( నినాదం):** పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణతో జిల్లాలో 8 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో నూతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 1, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 4 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కై ప్రతిపాదనలను రాజకీయ పార్టీలకు తెలియజేసామన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3, మంథని నియోజకవర్గం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాల మార్పుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పి.సంపత్ రావు, శశి భూషణ్, సి. రవీందర్, రాజ్ కుమార్, తెదెపా మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పత్తికి కనీస మద్దతు ధర చెల్లించాలి

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.మార్కెట్లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.7521లు ఉందన్నారు. రైతుల పత్తిని దళారులకు అమ్మ వద్దని సూచించారు. జిల్లాలో పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ పరిధిలో రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లులో అక్టోబర్ 16 నుండి పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారన్నారు . రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి విశ్వేశ్వర్ , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, అడ్తి దారులు పాల్గొన్నారు

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**నూతనకల్ అక్టోబర్ 16 నినాదం న్యూస్)** అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి పట్టుకున్నట్టు తుంగతుర్తి సిఐ శ్రీను నాయక్ తెలిపారు. నూతనకల్ ఎస్సై మహేందర్ నాథ్, స్పెషల్ బ్రాంచ్ రవికుమార్ గౌడ్, మండల పరిధిలోని ఎర్రపాహాడ్ ఎక్స్ రోడ్ సమీపంలో ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తు అనుమాన స్పందనంగా వెళ్తున్న అశోక్ ల్యాండ్ టీఎస్ 30 టి 3742 వాహనం అక్రమంగా బియ్యాన్ని మద్దిరాల మండలం నుండి ఆత్మకూర్ మండలం పాతర్లపాహడ్ గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్లు తరలిస్తున్న సుమారు 60 బస్తాలు 30 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పొన్నం మురళి, బానోతు వెంకటేశ్వర్లు, కాశం రమేష్ , గూడ వెంకటరెడ్డి, నలుగురిని అదుపు తీసుకొని కేసు నమోదు చేశారు.

# నూతన టీచర్‌లకు నియామక పత్రం అందజేత



**చేవెళ్ల అక్టోబర్ 16(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల మండల విద్యా వనరుల కేంద్రం డిఎస్సి 2024 లో నూతనంగా అపాయింట్మెంట్ అయిన టీచర్‌లకు ఎంఈఓ పురందాస్ ఎంపీడీవో హిమబిందు సమక్షంలో జాయినింగ్ ఆర్డర్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా టి.యు.టి.ఎఫ్ ప్రధానకార్యదర్శి మునీర్ పాషా,మండల్ టి.యు.టి.ఎఫ్. ప్రధాన కార్యదర్శి దయానంద్, సీనియర్ టీచర్ వెంకటయ్య, సీఆర్పీలు కిష్టయ్య శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యుడిమల, మల్కాపూర్ మధ్య

# రోడ్డు మంజూరు

### మంత్రి సీతక్కకు, ధన్యవాదాలు తెలిపిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్ 16(నినాదం న్యూస్)** :చేవెళ్ల నుండి ముడిమ్యాల వయా మల్కాపూర్ మీదుగా బిటి రోడ్డు మంజూరు చేసిన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. చేవెళ్ల మండలం హెడ్ క్వార్టర్ నుండి ముడిమ్యాల వయా మల్కాపుర్ వరకు 3.35 కోట్ల రూపాయల నిధులతో 3.28 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా G.O.Rt.No.582 విడుదల చేయబడింది. గత ఆగస్టు నెలలో ముడిమ్యాల, కుమ్మెర, మల్కాపూర్ గ్రామస్తులు M.Pని కలిసి, రోడ్డు సమస్యను వివరించగా, ఆయన వెంటనే స్పం దించి సంబంధిత శాఖ మంత్రి సీతక్క లేఖ రాశారు. మంత్రి కూడా తక్షణం స్పందించి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా చేవెళ్ల మండల ప్రజల తరపున మంత్రికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సోనీ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన

# డైరెక్టర్ విశాల్ మాథూర్




**మాదాపూర్, ,అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** నానక్ రాంగుడా ఐటీ కారిడార్ లో ఆథరైజ్డ్ సోనీ సర్వీస్ సెంటర్ ను సోనీ ఇండియా కస్టమర్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ విశాల్ మాథూర్ ప్రారంభించారు. సైబరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలో ఉన్న కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఈ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ఏర్పాటుతో సోనీ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. సోనీ ఇండియా కస్టమర్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ విశాల్ మాథూర్ మాట్లాడుతూ ఆడియో, వీడియో టీవీలు,హెూమ్ హెూమ్ థియేటర్ లు, కెమెరాలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అత్యంత వేగంగా మరమ్మత్తులు చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ప్రణాంక ఎలక్ట్రానిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ కాకర్ల రామకృష్ణ మాట్లాడుతూ హైదరాబాదులో తమ సంస్థకు మరో సర్వీస్ సెంటర్ ను కేటాయించడం ఆనందంగా ఉందని చెప్పారు. హైదరాబాదులో ఇప్పటివరకు నాలుగు సర్వీస్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కొత్తగా విస్తరించిన ఐటీ కారిడార్ లో ఐదో బ్రాంచ్లు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. సోనీ ఇండియాకు హైదరాబాదులో అతిపెద్ద మార్కెట్ ఉంది. ఈ మార్కెట్ ను మరింత విస్తరించేందుకు కొనుగోలుదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు చర్యలు చేపడతామని ఆ సంస్థ తెలంగాణ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ సంతోష్, సర్వీస్ మేనేజర్ గుణశేఖర్ తెలిపారు. వ్యాపారం విస్తరించడంతోపాటు కస్టమర్లు మెరుగైన సేవలు అందించడం ,ఖాతాదారుల అలోచనలు తెలుసుకునేందుకు కృషి చేస్తామన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా





**-గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన, ఎలుగంటి మధుసూదన్ రెడ్డిలి**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు.**

చేవెళ్ళ,అక్టోబర్ 16 (నినాదం న్యూస్):- గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, చెవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తాండూరు శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, ప్రత్యేకమైన కృతజ్ఞత తెలియజేశారు.రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎలుగంటి మధుసూదన్



రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. బడంగ్ పెట్ జిల్లా గ్రంథాలయంలోని తన ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర గ్రంధాల సంస్థల చైర్మన్ రియాజ్ సమక్షంలో నియామక పత్రంపై, సంతకం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తాండూరు శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ పట్టణ కేంద్రంలో వివిధ గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తానని,అన్నారు. కొత్త గ్రంథాలయలు నిర్మాణం తో పాటు విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను సమకూర్చానని స్పష్టం చేశారు. పోటీ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లాలోని వివిధ మున్సిపల్ చైర్మన్లు, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి,, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, చేవెళ్ల పి ఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి షాబాద్ దర్శన్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పడాల రాములు, శ్రీనివాస్ గౌడ్,పొట్ట ప్రశాంత్, తరులు పాల్గొన్నారు.

## బిసి కులగణను స్వాగతిస్తున్నాం

### కాంగ్రెస్ మంచి పనులు చేస్తోందన్న కోదండరామ్

హైదరాబాద్: బీసీ కులగణన పారదర్శకంగా జరిపి, దీని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం కోరారు. నాంపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కులగణనను తాము స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ పోయిందో తెలియదన్నారు. ప్రజల మధ్య సమగ్ర కుటుంబ సర్వే పెట్టలేదు. బీఆర్ఎస్ అది కారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన పథకాలు, ప్రాజెక్టులను ఇప్పుడు విమర్శిస్తోంది.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల హాస్టల్ ల అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయింది. ఆరోగ్య శ్రీ, స్టూడెంట్స్ ఫీజుల బకాయిలు , ఉద్యోగుల డీఏలు గత ప్రభుత్వం నుంచే పెండింగ్‌లో ఉన్నాయి. మూసీ ప్రక్షాళన అద్భుతమైన కార్యక్రమం.ఆర్ఓఆర్ బిల్లుపైన అధ్యయనం చేస్తున్నం. నదులు, చెరువుల పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ దక్కాలి. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటాం అని కోదండరాం అన్నారు.

## వాయుగుండంతో తెలంగాణకు అలర్ట్

### నాలుగు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్:బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వాతావరణ కేంద్ర అంచనాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలను ప్రజలను అలర్ట్ చేసింది. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృం దాలను అప్రమత్తం చేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కార ణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాలకు భారీ నుండి అతిభారీ వర్షసూచన ఉన్నట్లు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఎ÷-లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. భారీ వర్షాలు కురిసే అశకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అలర్ట్ చేసింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం రంగంలోకి దింపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం చెన్నైకి 280 కి.మీ, పుదుచ్చేరికి 320 కి.మీ, నెల్లూరుకి 370కి.మీ దూరంలో కేంద్రీకృతమై.. పశ్చిమ వాయువ్య దిశగా 15కిమీ వేగంతో కదులుతున్నట్లు వెల్లడించింది.

## ఎపిలో 13 రహదారులకు 400 కోట్లు మంజూరు

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపి లావు కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం నాడు భేటీ అయ్యారు. సీఆర్ఐఎఫ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ. 400 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యావాదాలు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ - జాతీయ రహదారికి ఇరువైపులా కుప్పగంజి వాగు నుండి వోగేరు వాగు వరకు సుమారు 8 కి.మీ అవుట్‌ఫాల్ డ్రైన్‌ల నిర్మాణం కోసం ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని నితిన్ గడ్కరీని ఎంపీ లావు కృష్ణదేవరాయలు కోరారు. ఈ అభ్యర్థనకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రోడ్లు ఇవే.. దుర్గి నుండి వెల్దుర్తి రోడ్డు, పాలువాయి జంక్షన్ నుండి సత్రశాల రహదారి వయా పాశర్లపాడు, జెట్టిపాలెం రోడ్డు,- మాచర్ల కొండ, గొట్టిపాళ్ల మీదుగా సౌత్ రోడ్, కండ్లకుంట / గుడిపాటి చెరువు నుండి లోయపల్లి-లచ్చమ్మబావి తండా రోడ్డు వరకు రోడ్డు, అలాగే గుంటూరు జిల్లాలోని గుంటూరు-నల్లపాడు రైల్వే సెక్షన్‌లో 4-లేన్ శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 98 కోట్లను మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి కృతజ్ఞతలు తెలిపారు. కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ. 881.61 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 49.917 కిలోమీటర్లు దూరం ఉన్న ఈ జాతీయ రహదారి 4లైన్ల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేదికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.